సాక్షి
జనగామ

ఆదివారం । 9 । మార్చి । 2025



కార్మికశాఖలో కలకలం..
పలు ట్రేడ్ యూనియన్ల ఫిర్యాదుతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కార్మిక శాఖలో విచారణ చేపట్టారు.
- 8లో▸



..బీసీలకు ప్రయోజనం లేదు
చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుతో ఎలాంటి ప్రయోజనం లేదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు.
- 8లో▸

వాతావరణం
గరిష్ఠం/కనిష్ఠం $36^0/21^0$
ఉదయం చల్లని వాతావరణం ఉంటుంది. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఎండ వేడి, ఉక్కపోత అధికమవుతుంది. రాత్రి సమయంలో చలి తీవ్రత పెరుగుతుంది.



న్యూస్‌రీల్

మహిళలకు కలెక్టర్ శుభాకాంక్షలు

జనగామ రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ శాఖల్లో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు, అలాగే జిల్లాలోని మహిళలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టరెట్‌లో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆలిండియా ర్యాంకర్‌కు అభినందనలు



స్టేషన్‌ఘన్‌పూర్: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన ఇటీవల నిర్వహించిన సీఏ పరీక్షల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన పరకాల మణిశంకర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకుతో గోల్డ్‌మెడల్ సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పరకాల శ్రీనివాస్, సుకుమారి దంపతుల కుమారుడు మణిశంకర్ ప్రతిభకు పలువురు అభినందనలు తెలిపారు. కాగా శనివారం మణిశంకర్ రాష్ట్ర ఐటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో కలువగా.. అభినందించి శాలువాతో సత్కరించారు.

ప్రజావాణి పునఃప్రారంభం

జనగామ రూరల్: వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. రేపటి నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలు వినతులు అందజేయాలని కోరారు.

మహిళలకు వందనం



శ్రామిక మహిళను సత్కరిస్తున్న సాధిక్ ఫౌండేషన్ బాధ్యులు

జనగామ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యాన మహిళా పోలీసులతో కలిసి కేక్‌కట్ చేయించారు. శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం వారిని సత్కరించారు. పట్టణంలోని రెడ్డి సంఘం మహిళా కిట్టీ గ్రూప్ ఆధ్వర్యాన వీరనారులు, మేధావుల వేషధారణలో మహిళలు దేశభక్తిని చాటుకున్నారు. సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యాన జిల్లా కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో కొడవళ్లు, గొడ్డళ్లు తయారు చేసే వలస కార్మికులతో పాటు తోపుడు బండ్లపై కూరగాయలు విక్రయించే శ్రామిక మహిళలను హైకోర్టు అడ్వకేట్ సాధిక్ అలీ సత్కరించారు.

- మరిన్ని చిత్రాలు 9లో▸

కృష్ణా.. కాల్వలో పడుతున్నాం..

ప్రమాద సమయంలో భార్యతో ప్రవీణ్‌కుమార్ ఆఖరి మాటలు..



- ఎస్సారెస్పీ కెనాల్‌లో పడిన కారు.. తండ్రి, ఇద్దరు పిల్లల మృతి
- స్థానికుల సాయంతో ప్రాణాలతో బయటపడిన తల్లి
- వరుసగా సెలవులు రావడంతో స్వగ్రామానికి కారులో వెళ్తున్న కుటుంబం
- గుండెనొప్పి రావడంతో కారు స్టీరింగ్ తిప్పలేని పరిస్థితి..
- నేరుగా కాల్వలోకి దూసుకెళ్లడంతో ప్రమాదం
- మేచరాజుపల్లిలో విషాదఛాయలు

ప్రమాదం జరిగిందిలా.. (ప్రాణాలతోడేయటపడిన కృష్ణవేణి, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు)

11.40 గంటలకు : వరుసగా సెలవులు రావడంతో హనుమకొండలోని రాంనగర్‌లో నివాసం ఉంటున్న సోమారపు ప్రవీణ్ (28), భార్య కృష్ణవేణి, కూతురు చైత్రసాయి(5), కుమారుడు ఆర్యవర్ధన్(2)తో కలిసి హుందయ్ ఐక్రాస్ కారులో సొంత గ్రామమైన నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి బయలుదేరారు.

12.25 గంటలకు : కారు మార్గమధ్యలోని సంగెం మండలం తీగరాజుపల్లి ఎస్సారెస్పీ కాల్వ (కొంకపాక గ్రామ శివారు) దాటి 200 మీటర్లు ముందుకెళ్లాక ప్రవీణ్‌కుమార్ తనకు ఛాతిలో నొప్పిగా ఉందని భార్య కృష్ణవేణికి చెప్పాడు. దీంతో కారు కాసేపు ఆపారు. టీ తాగితే తగ్గుతుందని కృష్ణవేణి అనడంతో కారును వెనక్కి తిప్పి తీగరాజుపల్లి వైపు బయలుదేరారు.

12.30 గంటలకు : కారు వంద మీటర్ల ముందుకు రాగా, గుండెనొప్పి అధికం కావడం.. స్టీరింగ్ తిప్పే పరిస్థితి లేకపోవడంతో కృష్ణా(భార్యపేరును తలుస్తూ).. కాల్వలో పడిపోతున్నామంటూ ప్రవీణ్ చెప్పాడు. వెంటనే కృష్ణవేణి కారు డోర్ తెరిచి చేతిలో ఉన్న బాబును బయటకు విసిరివేసి వంగింది. అంతలోనే నీటి ప్రవాహంలో కృష్ణవేణి బయటకు వచ్చి కాళ్లు ఆడిస్తున్నది.

12.40 గంటలకు : సమయంలో సమీపంలో ఉన్న చౌటపల్లికి చెందిన నవీన్, సందీప్, రవి వెంటనే కాల్వ వద్దకు చేరుకుని అలానే కాళ్లు ఆడించండి అని చెప్పి తాడు తీసుకువచ్చి కృష్ణవేణిని బయటకు తీశారు. ఇంతలో బాబు నీటిపై తేలుతుండడంతో అతడిని బయటకు తీశారు. కానీ, అప్పటికే చనిపోయాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండ డం, వెనక కూర్చున్న కూతురితో సహా తండ్రి కారులోనే నీటిలో మునిగిపోయారు.

1.10 గంటలకు : ఫైర్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కాల్వలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో అధికారులు పర్వతగిరి వైపు నీటిని ఎక్కువగా వదిలి.. వర్ధన్నపేట వైపు తగ్గించారు.

4.35 గంటలకు : నీటి ప్రవాహం తగ్గడంతో కారు కనిపించగా తాళ్లసాయంతో బయటికి లాగారు. కారు డ్రైవింగ్ సీట్లో ప్రవీణ్‌కుమార్, వెనుక సీట్లో కూతురు చైత్రసాయి విగతజీవులుగా బయటపడ్డారు.






చైత్ర, ప్రవీణ్ మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు





తాడుతో కాల్వలో నుంచి కారును బయటకు తీస్తున్న స్థానికులు



వరుసగా రెండు రోజులు సెలవులు. సరదాగా పిల్లలను తీసుకుని సొంతూరుకు బయలుదేరారు. కారులో భార్యాభర్తలు పిల్లలతో ముచ్చట్లు పెట్టుకుంటూ వెళ్తున్నారు. నానమ్మ, తాతయ్య దగ్గరికి వెళ్తున్నామన్న ఆనందం మనుమరాలిది. కానీ విధి వక్రించింది. మార్గమధ్యలో కారు నడుపుతుండగానే ఇంటిపెద్దకు గుండెపోటు తీవ్రం కావడంతో నేరుగా కాల్వలోకి దూసుకెళ్లింది. భర్త, కూతురు, రెండేళ్ల కుమారుడు జలసమాధి అయ్యారు. భార్య ప్రాణాలతో బయటపడినా ఒంటరిగా మిగిలిపోయింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక గ్రామశివారులో శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన తీవ్ర విషాదం నింపింది.

– పర్వతగిరి/సంగెం/నెల్లికుదురు

నాన్నా..పిల్లలతో వస్తున్నా..



కూతురు చైత్ర, కుమారుడు ఆర్యవర్ధన్‌తో ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందినసోమారపు సారంగపాణి, పద్మకు ఇద్దరు కొడుకులు. వీరిలో చిన్న కొడుకు ప్రవీణ్‌కుమార్ (పప్పి) కష్టపడి చదువుకుని హనుమకొండ ఎల్ఐసీలో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాడు. భార్య కృష్ణవేణి, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. పదేళ్లుగా హనుమకొండలోని రాంనగర్‌లో నివాసం ఉంటున్నారు. సెలవు రోజుల్లో ఊరులో ఉన్న అమ్మానాన్న వద్దకు వచ్చివెళ్లేవాడు. 'రెండు రోజులు సెలవులు ఉన్నాయి. పిల్లలతో సహా ఇంటికి వస్తున్నాం. అర్ధ గంటలో చేరుకుంటాం' అని ప్రవీణ్‌కుమార్ శనివారం ఉదయం తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పాడు. అదే అర్ధగంటలో కారు కాల్వలో పడిందని సమాచారం అందడంతో 'అర్ధ గంటలో ఇంట్లో ఉంటానంటివి గద బిడ్డో....అంటూ' ఆ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా విలపించారు. ఇంటికి వచ్చినప్పుడు అందరితో సరదాగా ఉండే ప్రవీణ్ కుమార్ చనిపోయాడని తెలియడంతో అయ్యో.. దేవుడు మంచి మనిషిని తీసుకెళ్లాడు' అంటూ స్నేహితులు, గ్రామస్తులు కంటతడిపెట్టారు.

నా భర్త, పిల్లలను బతికించండి..



స్థానికుల సహాయంతో ప్రాణాలతో బయటపడిన కృష్ణవేణి తన పిల్లలను, భర్తను బతికించండని అక్కడున్న వారిని ప్రాధేయపడింది. రెండేళ్ల కుమారుడిని బయటికి తీసుకువచ్చాక 'లే నాన్నా.. లే' అంటూ తట్టిలేపుతున్న కృష్ణవేణిని చూసి ప్రతి ఒక్కరూ కంట తడిపెట్టారు.

నువ్వు వస్తావా.. నన్నే రమ్మంటావా..



చైత్ర, ప్రవీణ్ గురించి చెప్పుకుంటూ రోదిస్తున్న సారంగపాణి, పద్మ దంపతులు

'నా మనుమరాలు చైత్ర ఉదయం ఫోన్‌లో మాట్లాడింది. హనుమకొండకు నువ్వు వస్తావా.. లేదా నన్నే రమ్మంటావా..' అని ముద్దుగా చెప్పిందని తాత సారంగపాణి అక్కడున్న వారికి చెబుతూ రోదించారు. అప్పుడే నూరేళ్లు నిండాయా తల్లి అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. ప్రవీణ్ అంటే దయగల గుణం అని, అందరూ తనవాళ్లేనని అంటుండేవాడని, ఆస్పత్రుల్లో బంధువులుంటే వారికి అన్నం పెట్టేవాడని, అందరితో మంచివాడని పేరు తెచ్చుకున్న నా కొడుకుకు అప్పుడే నూరేళ్లు నిండి దేవుడి వద్దకు వెళ్లాడా. చైత్రకు నాన్న ప్రవీణ్ అంటే అమితమైన ప్రేమ అని, చివరికి తండ్రితో కలిసే పరలోకాలకు చేరింది' అంటూ అని పద్మ గుండెలవిసేలా రోదించింది.

రెయిలింగ్ లేకనే ప్రమాదాలు

రెయిలింగ్ లేకపోవడంతో కొంకపాక గ్రామ శివారులోని ఎస్సారెస్పీ డీబీఎం–48 కాల్వ వద్ద తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. రెండేళ్ల క్రితం కారు వేగంగా కాల్వలోకి వెళ్లి ఒక ప్రభుత్వ టీచర్, మరో ఇద్దరు మృతి చెందారు. అంతేకాకుండా ట్రాక్టర్ బోల్తాపడి మరొకరు మృత్యువాతపడ్డారు. శనివారం ఎస్సారెస్పీ కాల్వలో కారు పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కాల్వ చుట్టూ రెయిలింగ్, ప్రమాద సూచికలు లేకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రాణం తీసిన చేపలవేట 8 లో▸
ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరి మృతి

ఎస్సారెస్పీ కాల్వలో ఒకరుగల్లంతు
ఎల్కతుర్తి మండల కేంద్రం శివారులో ఘటన

రాజీపడితేనే సమస్యల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ
- జాతీయ లోక్ అదాలత్‌లో 5,461 కేసుల పరిష్కారం



మాట్లాడుతున్న న్యాయమూర్తి రవీంద్ర శర్మ

జనగామ రూరల్: పంతాలకు పోకుండా కక్షిదారులు రాజీపడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇరు పక్షాలు రాజీపడే కేసులు ఒప్పందం చేసుకుంటే ఉపయోగకరమని, కాలంతోపాటు డబ్బు వృథా కాదని చెప్పారు. జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణ రాష్ట్రం ఎక్కువ కేసులు పరిష్కరించి దేశంలో ప్రథమ స్థానంలో ఉందని, ఈసారి కూడా అదే స్థానంలో నిలిచేలా కక్షిదారులకు ఉపయోగపడేలా జిల్లా స్థాయిలో కమ్యూనిటీ మీడియేటర్లను నియమిస్తున్నామని చెప్పారు. కుటుంబ తగాదాలు, సివిల్ కేసులను తగ్గించడానికి, కేసులు కోర్టుకు రాకుండా మధ్యవర్తుల ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. ఆరు బెంచ్‌ల ద్వారా 5,461 కేసులు పరిష్కారంకాగా, రూ.1,03,80,378 వసూలు చేసినట్లు తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 135, మోటార్ యాక్సిడెంట్ 14, క్రిమినల్ 4,959, ప్రీలిటిగేషన్ కేసులు 353 ఉన్నాయి. లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు రవీంద్రశర్మతో పాటు సి.విక్రమ్, ఇ.సుచరిత, కుమారి జి.శశి, కుమారి కె.సందీప, డి.వెంకట్రామనర్సయ్య, అడ్వకేట్లు కె.చంద్రశేఖర్, సీహెచ్.కిరణ్‌కుమార్, ఎస్.సంధ్యారాణి, బి.స్వప్న, జి.రేఖ తదితరులు పాల్గొన్నారు.

ఆమోదరీతిలో వివాదాలు పరిష్కారం



జాతీయ గీతాలాపనలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు నిర్మలా గీతాంబ, సీహెచ్ రమేష్‌బాబు, న్యాయమూర్తులు, ఉమ్మడి జిల్లా పరిధి కలెక్టర్లు, సీపీ, పోలీస్ అధికారులు

- హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్
- హనుమకొండలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభం
- అక్కడికక్కడే పలు కేసుల పరిష్కారం

హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయసేవా అధికార సంస్థల ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్, సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, అతిథిగా న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ పాల్గొన్నారు. సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

– హన్మకొండ అర్బన్

- వివరాలు 8లో▸

ఆస్తి పన్ను వసూలుకు వినూత్న చర్య

- యజమాని ఇంటి ఎదుట బైఠాయించిన కమిషనర్, అధికారులు



పన్ను బకాయి ఉన్న యజమాని ఇంటి ఎదుట బైఠాయించిన మున్సిపల్ కమిషనర్, మేనేజర్ తదితరులు

జనగామ : మున్సిపాలిటీలో పేరుకుపోయిన ఆస్తి పన్ను వసూలుకు అధికారులు వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట ఏరియాకు చెందిన ఓ ఇంటి యజమాని ఇంటిపన్ను బకాయి రూ.27వేలు చెల్లించాల్సి ఉంది. వసూలు చేయడానికి శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, ఆర్ఓ బాబు, ఆర్ఐ ఏలియా, ఇతర అధికారులు మధు, సిబ్బంది ఆ ఇంటి ఎదుట సాయంత్రం 6 గంటలకు బైఠాయించారు. బకాయి చెల్లించే వరకు కదిలేది లేదని తేల్చి చెప్పారు. ఈ అనూహ్య చర్యతో యజమాని ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. రెండురోజుల సమయం కావాలని అడిగినా అధికారులు ససేమిరా అన్నారు. చేసేది లేక రెండు గంటల తర్వాత రూ.8వేలు చెల్లించి.. మిగతా డబ్బులు వారం రోజుల్లోగా కట్టేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. పన్నుల వసూళ్ల కోసం అధికారులే స్వయంగా ఆందోళనకు దిగడం చర్చ నీయాంశంగా మారింది.

'ప్రభుత్వ మొండి వైఖరితో కోర్టుకు పెన్షనర్లు'..

చిల్పూరు: ఉద్యోగ విరమణ పొందగానే పెన్షన్ డబ్బులు అందివ్వాల్సి ఉండగా 12 నెలలు గడుస్తున్నా నేటికీ ఇవ్వకుండా ప్రభుత్వం మొండి వైఖరితో ఉన్నందున కోర్టును ఆశ్రయించినట్లు పెన్షనర్ల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఈ మార్చితో 12 నెలలు పూర్తి అవుతున్నాయని, పొదుపు చేసుకున్న లీవ్ డబ్బులను చెల్లించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం అని పేర్కొన్నారు. ఇప్పటికైనా సర్కారు పురాలోచించుకుని తమ పెన్షన్ డబ్బులు చెల్లిస్తే పిటిషన్ ఉపసంహరించుకుంటామన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి-II (SARB-II), హెచ్ నెం.1-8-563/1, మొదటి అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020, ఫోన్ : 040-23461610, ఇ-మెయిల్ : sbi.20945@sbi.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

దిగువ తెలిపిన తెలిపిన ఋణగ్రహీతల నుండి రావల్సిన బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీన పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై తేది.23-04-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

వివరణ	ప్రారంభ తేది మరియు సమయం	ముగింపు తేది మరియు సమయం
వేలం అమ్మకం క్రింద ఉన్న ఫ్లాట్ తనిఖీ (బయటి నుండి)	10.03.2025 ఉ॥ 11.00 గం॥లకు	19.04.2025 సా॥ 06.00 గం॥లకు
ధరావతు డిపాజిట్	11.03.2025 ఉ॥ 11.00 గం॥లకు	23.04.2025 మ॥ 03.00 గం॥లకు
వేలం వివరములు	23.04.2025 ఉ॥ 11.00 గం॥లకు	23.04.2025 మ॥ 03.30 గం॥లకు

సమయం పొడిగింపు సమయంలో ఇంక్రిమెంట్ ధర : రూ.25,000/–
చివరి 10 నిమిషాల్లో చెల్లుబాటు అయ్యే బిడ్ అందినప్పుడు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

ఇ-వేలం తేది & సమయం : 23 - ఏప్రియల్ - 2025

1	ఋణగ్రహీత పేరు : శ్రీ రంగు రవీందర్, తండ్రి : రంగు రాములు	రిజర్వ్ ధర	ధరావత్తు
	మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి పరిధిలోని కొత్తపేట, నాగేశ్వర నగర్ కాలనీ, సర్వే నెం.161 లోని ప్లాట్ నెం.బి/2/2 (పార్ట్) మరియు బి2/3లో 882 చ॥గ॥లు లేదా 737.35 చ॥మీ॥ల మొత్తం భూమి విస్తీర్ణంలో నిర్మించిన 43 చ॥గ॥లు లేదా 35.94 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణంతో గల బవలాన్ రిడ్జ్ ఐదవ అంతస్తు నందు 1062 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా)తో గల ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6051/2017, తేది. 12.05.2017 ప్రకారం శ్రీ రంగు రవీందర్, తండ్రి : రంగు రాములు గారి పేరున కలదు. **మొత్తం అపార్ట్‌మెంట్/ఫ్లాట్‌కు హద్దులు:** ఉత్తరం : 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం : భూమి సర్వే నెం.163, తూర్పు : ప్లాట్ నెం.బి2/4, పడమర: ప్లాట్ నెం.బి2/2 యొక్క భాగం. **ఫ్లాట్ నెం.501కు హద్దులు:** ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్ మరియు వరండా.	రూ. 53.50 లక్షలు	రూ. 5.35 లక్షలు
		బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-	

తేది.06.03.2025 నాటికి మొత్తం బకాయి : రూ.39.46 లక్షలు మరియు తేది.06.03.2025 నుండి అన్ని రుణ ఖాతాలను మూసివేసే వరకు వడ్డీతో సహా, ఇతర సంభవనీయ ఖర్చులు మరియు లీగల్ ఖర్చులు, వాస్తవ ప్రాతిపదికన, వర్తమాన మరియు భవిష్యత్తు, ఏమైనా ఉంటే.

ఇ-వేలం తేది & సమయం : 23 - ఏప్రియల్ - 2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.30 గం॥ల వరకు

ఆస్తికి సంబంధించి ఏమైనా మరిన్ని వివరముల కొరకు శ్రీ జీవల్ రామారావు, అధీకృత అధికారి, ఫోన్ నెం.8106569074 వారిని సంప్రదించవచ్చును.

ఆస్తి బ్యాంకు యొక్క అధీకృత అధికారి అధీనంలో ఉంది. అయితే, ఫ్లాట్ లోపల గృహోపకరణాలు ఉన్నాయి, వీటిని విజయవంతమైన బిడ్డర్‌కు స్వాధీనం చేసుకునే సమయంలో ఉద్దేశించిన కొనుగోలుదారు ఋణగ్రహీతకు మరియు అతని సోదరికి/కుటుంబానికి అప్పగించవలెను.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి-2, హైదరాబాద్, హెచ్ నెం.1-8-563/1, మొదటి అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం–500020 నందు సంప్రదించవచ్చును.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, వెబ్ సైట్ : https://baanknet.comలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. ఉద్దేశించిన కొనుగోలుదారు(లు) / బిడ్డర్(లు) వేలం తేదీకి కనీసం మూడు రోజుల ముందు https://baanknet.com/ వద్ద కెవైసి సమర్పించి BAANKNET (భారతీయ బ్యాంకుల నిరర్థక ఆస్తులను(NPA) విక్రయించడానికి ఈ-వేలం పోర్టల్)లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

తేది: 06-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, SBI, SARB-2, హైదరాబాద్

కాజీపేట వరకు వెళ్లే రైళ్లు ఆపాలి

- రైల్వేశాఖ మంత్రికి మంత్రులు, ఎంపీల వినతి



రైల్వే మంత్రికి సమస్యలు వివరిస్తున్న రాష్ట్ర మంత్రులు

జనగామ: సికింద్రాబాద్ నుంచి వరంగల్ కాజీపేట వరకు వెళ్లే రైళ్లను జనగామ స్టేషన్‌లో ఆపడంతో పాటు సమయపాలనలో మార్పు చేయాలని రైల్వే ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కోరారు. ఈ మేరకు శనివారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, సురేఖ, ఎంపీలు కావ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి, ఆలేరు, జనగామ నుంచి సికింద్రాబాద్ వరకు అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్లను ఆపాలని కోరినట్లు పేర్కొన్నారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ భువనగిరిలో ఆగదని, మచిలీపట్నం–బీదర్ ఎక్స్‌ప్రెస్ ఈ రూట్ ప్రధాన స్టేషన్లలో హాల్టింగ్ లేదన్నారు. కాకతీయ ఎక్స్‌ప్రెస్ భద్రాచలం నుంచి సికింద్రాబాద్‌కు వచ్చే క్రమంలో ఇంతకు ముందు ఉదయం 7 నుంచి 8 గంటలకు జనగామ మీదుగా భువనగిరికి చేరుకునేదని, ప్రస్తుతం తెల్లవారు జాము 4 గంటలకు సమయం మార్చడం అందరికీ అసౌకర్యంగా ఉందన్నారు.

నిరంతర విద్యుత్‌కు చర్యలు

- ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్



గోపాల్‌రావుతో మాట్లాడుతున్న ఎస్ఈ

జనగామ: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యసేవలకు ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావు, టెక్నికల్ డీఈ గణేష్, డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, కమర్షియల్ ఏడీఈతో కలిసి శనివారం ఆస్పత్రిని సందర్శించారు. విద్యుత్ సరఫరా లేని సమయంలో అత్యవసర సేవలకు 125 కేవీ సామర్థ్యం కలిగిన(సుమారు రూ.10లక్షలు) జనరేటర్, సీటీ స్కాన్ రూంలో ప్రస్తుతం ఉన్న 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 160 కేవీ అమర్చేందుకు ప్రతిపాదనలు పంపించాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. ఇదిలా ఉండగా.. పంట కోతలు ముగియగానే వ్యవసాయ కనెక్షన్లు యుద్ధ ప్రాతిపదికన ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఎస్ఈ చెప్పారు. కొత్త సర్వీసుల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎస్సారెస్పీ కాల్వలో పడి ఒకరి గల్లంతు

ఎల్కతుర్తి: ఓ యువకుడు బహిర్భూమికని వెళ్లి ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాల్వలో పడి గల్లంతయ్యాడు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం శివారులో శనివారం చోటు చేసుకున్న ఈ ప్రమాదానికి సంబంధించి, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మహ్మద్ చొటేమియాకు నలుగురు సంతానం. కాగా, మూడో కుమారుడు మహ్మద్ సలీంపాషా(24) బహిర్భూమికని గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వ కట్టకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాల్వలో పడి గల్లంతయ్యాడు. కుమారుడు ఇంటికి రాకపోవడంతో తండ్రి చొటేమియా ఎస్సారెస్పీ కాల్వ వద్దకు వెళ్లి చూడగా తన కుమారుడి చెప్పులు, నెక్కర్ (లాగు) ఉండడాన్ని గమనించారు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసి, యువకుడి ఆచూకీ కోసం వెతుకుతున్నారు.

అసమానతలపై ధిక్కారం మహేందర్ కవిత్వం..

కేయూ క్యాంపస్: సామాజిక అసమానతలపై ధిక్కారం మహేందర్ కవిత్వం అని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కాశీం అన్నారు. ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ రచించిన 'నేను మరణిస్తూనే ఉన్నాను' కవితా సంపుటి ఆవిష్కరణ సభ శనివారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్‌హాల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా కాశీం మాట్లాడారు. మహేందర్ కవిత్వం మనిషి కేంద్రమై సాగుతూ కులమతాల నిచ్చెనమెట్ల వ్యవస్థను ప్రశ్నించిందన్నారు. ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ మనిషిని సంస్కరించే దిశగా మహేందర్ కవిత్వం కొనసాగిందన్నారు. కవి, విమర్శకుడు పుప్పాల శ్రీరామ్ మాట్లాడుతూ.. సంపుటిలోని కవితలు పాఠకుల్ని తప్పకుండా కదిలిస్తాయన్నారు. ఈసభలో తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు, కవి పొట్లపెల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఆచార్యులు బన్న అయిలయ్య, కవి రచయిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడారు. ఈ పుస్తకాన్ని గురిజాల శశికళ తిరుపతిరెడ్డికి కవి మహేందర్ అంకితం ఇచ్చారు. గట్టు రాధిక, కార్తీక రాజు, ఫణిమాధవి, తగుళ్ల గోపాల్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రెడ్డి చికెన్ సెంటర్
Cell: 9989299661

కార్మిక శాఖలో కలకలం..



5 వేల మంది క్లైమ్స్ లబ్ధిదారుల జాబితాపై విజిలెన్స్ విచారణ
- రిటైర్డ్, బదిలీ అధికారులను ఎంక్వైరీ చేసిన అధికారులు
- ట్రేడ్ యూనియన్ల ఫిర్యాదుతో రంగంలోకి..

హన్మకొండ చౌరస్తా : కార్మిక శాఖలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ కలకలం రేపుతోంది. రెండు నెలలుగా విజిలెన్స్ అధికారులు నిర్విరామంగా విచారణ కొనసాగిస్తుండడం ఉత్కంఠ రేకెత్తిస్తుంది. సుదీర్ఘ విచారణ బయటకు తెలియకుండా అత్యంత రహస్యంగా, పకడ్బందీగా చేపట్టడం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గల లబ్ధిదారులను అధికారులు నేరుగా కలిసి విచారణ చేస్తున్నట్లు తెలిసింది. కాగా, కార్మిక శాఖ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విజిలెన్స్ దాడులు, విచారణ చేపట్టడం ఇదే మొదటిసారని ఆయా శాఖ సీనియర్ అధికారులు చెబుతున్నారు.

5వేల మంది లబ్ధిదారుల విచారణ..

2020 (కరోనా సమయం) నుంచి 2024 వరకు వివిధ కేటగిరీల్లో ప్రాథమికంగా దాదాపు 5వేల మంది లబ్ధిదారులు అందుకున్న క్లైయిమ్స్‌పై విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. కార్మిక శాఖ.. గుర్తింపు కార్డు కలిగిన నిర్మాణ రంగ కార్మికులకు ఆర్థిక సాయం అందిస్తుంది. అందులో సాధారణంగా మృతి చెందితే రూ.1,30,000, పని ప్రదేశంలో మృతి చెందితే రూ.6లక్షలు, అంగవైకల్యం పొందితే పర్సంటేజీని బట్టి రూ.20 వేల నుంచి పైచిలుకు, కార్మికుల పిల్లల వివాహ కానుక రూ.30వేలు, ప్రసవానికి రూ.30వేలు, కార్మికుడి దహన సంస్కారాలకు రూ.15 వేలు అందిస్తుంది. కాగా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడినట్లు ప్రధాన ఫిర్యాదులు ఉన్నాయి. క్లైయిమ్స్ జమ చేయడంలో ఎవరి వాటా ఎంత? ఎలా పంచుకున్నారనే అంశాలపై పూర్తిస్థాయి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

ట్రేడ్ యూనియన్ల ఫిర్యాదుతో ..

భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు అందాల్సిన క్లైయిమ్స్‌లో కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించారనే ప్రధాన ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. కార్మిక శాఖలో అవినీతి అధికారుల తీరుపై ఆధారాలతో సహా ఏడాది క్రితం పలు కార్మిక సంఘాలు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. యూనియన్ అందించిన ఆధారాలతో సహా మరికొన్నింటిని సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలని కొంతకాలం వేచిఉన్న సర్కారు.. సుమారు రెండు నెలల క్రితం ప్రత్యేక అధికారులతో కూడిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను రంగంలోకి దింపినట్లు సమాచారం.

రిటైర్డ్, బదిలీ అధికారుల విచారణ పూర్తి..

నాలుగేళ్ల వ్యవధిలో జరిగిన అక్రమాలపై జరుపుతున్న విజిలెన్స్ విచారణలో భాగంగా రిటైర్డ్ కార్మిక శాఖ అధికారులతోపాటు, బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన అధికారులను సైతం పిలిపించి విచారణ చేసినట్లు సమాచారం. ఆయా అధికారుల పరిధిలో జరిగిన క్లైయిమ్స్ రికార్డులను పరిశీలించడంతోపాటు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందిన సాయమెంత? అందుకు అధికారులు, మధ్యవర్తిగా వ్యవహరించిన తీరును స్వయంగా అడిగి రికార్డు చేస్తున్నట్లు తెలుస్తోంది. నిరక్షరాస్యులే అత్యధిక శాతం ఉండే భవన ఇతర నిర్మాణ రంగ కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొందరు కార్మికశాఖ అధికారులు చేసిన అక్రమాలను నిగ్గుతేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

మహిళా బిల్లుతో బీసీలకు ప్రయోజనం లేదు

- సబ్ కోటాతోనే న్యాయం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

హన్మకొండ : కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుందని, ఈ బిల్లుతో మెజార్టీగా ఉన్న బీసీ మహిళలకు ఎలాంటి ప్రయోజనం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండ కనకదుర్గ కాలనీలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. స్త్రీ లేనిదే సృష్టి లేదని.. అన్ని రంగాల్లో స్త్రీలు ముందు వరుసలో ఉన్నారన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 95 మంది మహిళలు చట్టసభల్లో అడుగుపెడితే ఇందులో 54 మంది అగ్రకుల మహిళలని, 16 మంది ఎస్సీలు, 13 మంది ఎస్టీలు, నలుగురు మైనార్టీ మహిళలు ఉన్నారని, అయితే నేటి వరకు రాష్ట్రంలో 8 మంది మాత్రమే బీసీ మహిళలు ఎమ్మెల్యేలు అయ్యారని వివరించారు. 5 శాతం కూడా లేని అగ్రవర్ణ మహిళలు 54 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైతే అరవై శాతం ఉన్న బీసీలు ఎనిమిది మంది మాత్రమేనా అంటూ ప్రశ్నించారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి మాట్లాడుతూ.. మహిళలంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని రాణించాలని సూచించారు. బీసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు మాదం పద్మజాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమా, కార్పొరేటర్ గుజ్జుల వసంత, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తమ్మల శోభారాణి, మాడిశెట్టి అరుంధతి, సమత, సంధ్య, తార, పూజిత, మానస, ప్రమోద, కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, చిర్ర సుమన్, పంజాల జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పర్సనల్ లోన్ పేరిట ఘరానా మోసం

- రూ.1.86 లక్షలు నష్టపోయిన విద్యార్థి

కమలాపూర్: పర్సనల్ లోన్ పేరిట సైబర్ వలలో చిక్కుకుని ఓ విద్యార్థి ఏకంగా రూ.1.86 లక్షలు నష్టపోయాడు. ఈ ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ముచ్చ రాజు పీజీ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. కాంపిటీటివ్ మెటీరియల్ గ్రూప్–1 అనే వాట్సాప్ గ్రూపులో శ్రీరామ ప్రైవేట్ ఫైనాన్స్ అనే కంపెనీ ఎమర్జెన్సీ పర్సనల్ లోన్ ఇస్తామనే మెసేజ్ చూసిన రాజు 85199 08057 అనే నంబర్‌లో సంప్రదించాడు. లోన్ ప్రాసెస్ కోసం డబ్బులు చెల్లించాలనడంతో లోన్ వస్తుందని నమ్మి మొదటగా గతేడాది అక్టోబర్ 14న రూ.3,800, 20న రూ.2,900 చొప్పున విడతల వారీగా మొత్తం రూ.1,86,800 గూగుల్ పే ద్వారా చెల్లించాడు. అక్టోబర్ 21న కంపెనీ ఏజెంట్‌కు ఫోన్ చేసి లోన్ ఎప్పుడు వస్తుందని అడగగా మళ్లీ రూ.30 వేలు చెల్లించమనడంతో తాను మోసపోయానని గ్రహించిన రాజు 1930కు ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత ఈ నెల 6న కమలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

SAKSHI
కావలెను
ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో
సర్వీస్ రిప్రజెంటేటివ్స్ (SR) గా మరియు
అసిస్టెంట్ సర్క్యులేషన్ ఆఫీసర్ (ACO) గా
పని చేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను.
అర్హత : ఇంటర్ పాస్ (మార్కెటింగ్‌లో అనుభవం గలవారికి ప్రాధాన్యత)
వయస్సు : 19 నుండి 30 సం॥లోపు
అనుభవం: ఇతర దినపత్రికలలో సేల్స్ విభాగంలో పనిచేసినవారు, వివిధ కంపెనీలలో మార్కెటింగ్ రంగాలలో పనిచేసిన వారు, కొత్తవారు కూడా ధరఖాస్తు చేయవచ్చును.
ఆసక్తిగలవారు తేది: 10-03-2025 సోమవారం రోజున ఉ॥ 11 గం॥ల నుండి 2 గం॥ల లోపు బయోడేటా, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, జిరాక్స్ సర్టిఫికెట్లతో సంప్రదించండి.
ఇంటర్వ్యూ జరుగు ప్రదేశము :
సాక్షి సిటీ కార్యాలయం, ఇ.నెం. 2-5-389, శ్రీ వేంకటేశ్వర కాలనీ, కోర్టు వెనకాల, నక్కలగుట్ట, హనుమకొండ.
మేనేజర్ (సర్క్యులేషన్): 9912440459, 7036166622

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Shorterm coaching NEET Bipc, Mpc EAMCET Sri chaitanya junior college, Uppal, Hyd. A. Ashok Reddy (AO) 9441884705. [SCA25002053]
■ BA/B.Com/B.Sc/ BBA / BBM/ Diploma / MA / M.Com/ M.Sc/ MBA / MCA/ B.Tech / D.Pharmacy/ B. Pharmacy/ LLB/ BAMS / BHMS పూర్తి చేయండి ✆ 99895 30727 [B-755673]

REAL ESTATE
FLAT FOR SALE
■ 875 sft. Flat for sale. Reddy Venture H.No.2-10-845/1/G-1, SBH Colony, Subedari, Hanamkonda. Rate 42 Lakhs. Call: 9491741609. [WA-4065]
DUPLEX HOUSE FOR SALE
■ G+2 New Constructed Duplex House for sale at Prime Location Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. Cont: 8985694099 [WA-6565]
HOUSE FOR SALE
■ House for sale 164 sq.yards West Face Near Relief Hospital Arepally, Warangal. 68 Lakhs. Loan Available. Cell: 9652715142 [W-1265058]

SERVICES
■ సిరి అసోసియేట్స్: హౌస్, మార్టిగేజ్, పర్సనల్, ఓపెన్ ప్లాట్స్, రేకుల, గూన పెంక ఇల్లుపై సిబిల్ లేకున్న రుణాలు ఇప్పించబడును. సెల్: 9666142226. [SCA25001885]

స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ కేర్ సర్వీస్
■ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ / హోమ్ కేర్ సర్వీస్ 24 గం॥ 12 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి మీ ఇంటివద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు॥లను పంపించగలము. 8977263124, 9100116067. [W-1264138]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
■ మీ యొక్క సెప్టిక్ ట్యాంక్స్ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును. D.S. Rao. Cell: 9849145043. [SCA25002056]

BUSINESS OFFER
■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179 [DA-6239]

WANTED
■ Wanted Qualify and House Keeping Manager for Hospital Cont: 7337222112, 9949499959. [WA-14772]
■ OT - Technicians (Exp), Pharmacy (Exp), Lab-Technicians (Exp), Dhobi Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X'Road, WGL. 12 to 2pm. [WA-490]
■ అన్‌లోడర్స్ పురుషులు కావలెను. 8గం॥ డ్యూటీ Age:25-45 years ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం + ESI + EPF కలవు. ✆ 9100028528, 7396128206 [G-1946]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

WANTED TEACHERS
■ Wanted Teachers for High School Section with B.Ed, & for Primary Section with Graduation, Send your Resume Whatsapp: 9949033066, 9989429744. [WA-485]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన రూ॥ 260/-
అదనపు లైను రూ॥ 60/- మాత్రమే
5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ : 9010144453
వరంగల్ : 9705748198
నర్సంపేట : 9553955722
జనగామ : 9951602871
మహబూబాబాద్ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్ భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పనికి వెళ్తూ ప్రమాదంలోకి..

కూలీల వాహనం బోల్తా
- ఐదుగురికి తీవ్ర గాయాలు
- నలుగురి పరిస్థితి విషమం



చికిత్స పొందుతున్న కూలీలు



క్షతగాత్రుడిని పరిశీలిస్తున్న ఎస్సై తాజొద్దీన్

ఏటూరునాగారం: మిర్చి ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీల వాహనం బోల్తా పడి 9 మందికి గాయాలయ్యాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రాంనగర్ గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... ఛత్తీస్‌గఢ్ కు చెందిన 16మంది వలస కూలీలు మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. ఈక్రమంలో శనివారం ఏటూరునాగారం మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన ఒక రైతు చేనులో మిర్చి ఏరేందుకు వెళ్లారు. సాయంత్రం పనిముగిసిన అనంతరం పంట యజమాని స్వయంగా టాటా ఏస్ వాహనంలో కూలీలను ఎక్కించుకొని తీసుకెళ్తున్నాడు. ఈ రాంనగర్– కమలాపురం మధ్యలో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా మిగతా నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మిగతా వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన కూలీలను హుటాహుటిన ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. గాయపడిన, పేగులు బయటకు వెళ్లిన క్షతగాత్రులకు వైద్యులు, సిబ్బంది చికిత్స చేశారు.

గాయపడిన వారిలో మైనర్లు

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జగదల్‌పూర్ జిల్లాకు చెందిన వారు మిర్చితోట కూలీ పనులకు వచ్చిన వారిలో మైనర్లు కూడా ఉండడం గమనార్హం. మైనర్లు కూడా ఈ ఘటనలో గాయపడడం బాధాకరం. అలాగే, తీవ్ర గాయాలైన వారిలో పోడియం మున్న, మూచకి గగ్గు, మూచకి లక్కు, కోవ్వాసి శాంతి, పాయం లక్ష్మి ఉన్నారు.

అనేకమార్లు హెచ్చరించినా..

ప్రమాదవిషయాన్ని తెలుసుకున్న ఎస్సై తాజొద్దీన్ సామాజిక ఆస్పత్రికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కూలీలను గూడ్స్ వాహనాల్లో తీసుకెళ్లొద్దని రైతులు, కూలీలకు, కూలీల ముఠా మేస్త్రీలను హెచ్చరించినా.. మారడంలేదన్నారు. మూడేళ్ల క్రితం ఓ ప్రమాదంలో నలుగురు మరణించారు. మైనర్లను కూలీలుగా పెట్టుకోవద్దన్నారు.

నలుగురి పరిస్థితి విషమం

మూచకి బాల్‌సింగ్, మాడవి సుఖ్‌మాన్, మూచకి ఐతు, మూచకరి పారు.. ఈ నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వాహనం నడుపుతున్న రైతుకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఆమోదరీతిలో వివాదాలు పరిష్కారం

హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్



లీగల్ సెల్‌డేను ప్రారంభిస్తున్న హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్



రోడ్డు ప్రమాద బాధితురాలికి చెక్కు అందజేస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్



మాట్లాడుతున్న జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ కె.లక్ష్మణ్



మాట్లాడుతున్న వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు నిర్మల, రమేశ్‌బాబు

- పెండింగ్ కేసులు లేని వ్యవస్థను చూడగలం
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్
- న్యాయసేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్, సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభం

హన్మకొండ అర్బన్ : 'ప్రస్తుతం ప్రారంభిస్తున్న 'సామాజిక మధ్యవర్తిత్వ' కేంద్రంలో ఉండే కులపెద్దలు న్యాయపరమైన శిక్షణ పొందిన వారై ఉంటారు.. ఈ నేపథ్యంలో ఇరు పక్షాలకు పరస్పర ఆమోద రీతిలో వివాదాలు పరిష్కరించే అవకాశం ఉంటుంది' అని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ అన్నారు. శనివారం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయసేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్, సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్‌పాల్ మాట్లాడుతూ నేడు ప్రారంభించిన సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో అమలు చేయడం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. మధ్యప్రదేశ్‌లో సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఆ ఫలితాల ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు, పెద్దలుగా ఉండేందుకు ఆసక్తి గల వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో సేవలు అందించేవారు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేయాలన్నారు. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు.

సామాజిక మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గం..

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ సామాజిక మధ్యవర్తిత్వ కేంద్రాలు ఉత్తమ సేవలు అందిస్తే రానున్న రోజుల్లో పెండింగ్ కేసుల పరిష్కారంతోపాటు కొత్త కేసులు నమోదు లేని వ్యవస్థను చూస్తామన్నారు. దేశంలో కోట్ల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. మధ్యప్రదేశ్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో మొదట నిజామాబాద్, కామారెడ్డిలో ప్రారంభించామన్నారు. అక్కడ సత్ఫలితాలు వస్తుండడంతో ప్రతి జిల్లాకు విస్తరించేలా ఈ కార్యక్రమం చేపట్టడం శుభపరిణామమన్నారు. సామాజిక మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసులు వేగంగా పరిష్కారం కావడంతోపాటు కొత్త కేసులు నమోదు కూడా తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవ్యహారాల న్యాయమూర్తి జస్టిస్ మౌసుమీభట్టాచార్య వర్చువల్‌గా మాట్లాడుతూ సామాజిక మధ్యవర్తిత్వం ద్వారా రానున్న రోజుల్లో పెండింగ్ కేసులు పూర్తిగా తగ్గిపోతాయన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సీహెచ్. పంచాక్షరి మాట్లాడుతూ వలంటీర్లకు ముందు శిక్షణ ఇవ్వడం వల్ల వారు చట్టంపై అవగాహన ఉండి ఆ మేరకు సమస్య పరిష్కారాని కృషి చేస్తారన్నారు. కేసుల పరిష్కారం విషయంలో ఇరు పక్షాల వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. కేసు వివరాల నమోదులో ఎక్కడా ఎవరి వల్ల కేసు పరిష్కారమైంది.. ఎవరి వల్ల పరిష్కారం కాకుండా ఆగిందనే అంశం నమోదు చేయొద్దని సూచించారు. తుది ఫలితం మాత్రమే నమోదు చేయాలన్నారు. సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమ సభ్యులు బూర విద్యాసాగర్, శంతన్‌రామరాజు, యాదగిరి గౌడ్, భిక్షపతి యాదవ్ సందేహాలను న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ నివృతి చేశారు. వివిధ జిల్లాల కలెక్టర్లు మాట్లాడుతూ సామాజిక మధ్యవర్తిత్వ కేంద్రాల మనుగడకోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. వివిధ జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులు, ఎస్పీలు మాట్లాడుతూ సామాజిక మధ్యవర్తిత్వ కేంద్రాలతో పోలీస్ స్టేషన్లకు వచ్చే సివిల్ కేసులు చాలా వరకు తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా ఇతర కేసులపై పోలీసులు దృష్టిసారించొచ్చన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్. రమేశ్‌బాబు, సభ్య కార్యదర్శులు సీహెచ్. పంచాక్షరి, హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, డాక్టర్ దివాకర, రిజ్వాన్‌బాషా, అద్వైత్‌కుమార్, రాహుల్‌శర్మ, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా, కమిషనర్ అశ్వినితానాజీ వాఖడే, ఇతర అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనస్పర్థల కారణంగా విడిపోయిన జంటకు కౌన్సెలింగ్ నిర్వహించి ఒకటి చేశారు. అదే విధంగా రోడ్డు ప్రమాద కేసును పరిష్కరించి బాధితురాలికి రూ.18 లక్షలు చెక్కు అందజేశారు.



లోక్‌అదాలత్, సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమంలో న్యాయమూర్తులు, అధికారులు

ప్రాణం తీసిన చేపలవేట

- ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ రైతు, యువకుడి మృతి
- ఇటీవల అదుపు తప్పి కారుబోల్తా.. ఆరుగురికి గాయాలు



రాములు (ఫైల్) బాదావత్ శేఖర్(ఫైల్)



మేచరాజుపల్లి కుమ్మరికుంట వద్ద విచారణ చేపడుతున్న ఎస్సై చిర్ర రమేశ్‌బాబు

నెల్లికుదురు: నీటి కుంట మృత్యు కుహరంగా మారింది. చేపల వేటకు వెళ్లిన ఇద్దరి ప్రాణాలను బలిగొంది. ఒకే తండాకు చెందిన ఇద్దరు మృతి చెందడంతో విషాదం నెలకొంది. కుటుంబ పెద్దను కోల్పోయి ఒక కుటుంబం.. చేతికి అందివచ్చిన కుమారుడు విగత జీవిగా మారడంతో మరో కుటుంబం దుఃఖ సంద్రంలో మునిగిపోయింది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం పెద్దతండాకు చెందిన బాదావత్ శేఖర్ (21) హనుమకొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. సెమిస్టర్ పరీక్షలు ముగిశాయని ఇంటికొచ్చాడు. తండాలో పక్కపక్కనే ఇళ్లు ఉండడంతో భూక్య రాములు(45)తో కలిసి మేచరాజుపల్లి శివారులోని కుమ్మరికుంటలో చేపలు పట్టేందుకు శుక్రవారం మధ్యాహ్నం వెళ్లారు. రాత్రయినా ఇంటికి రాలేదు. దీంతో ఇరు కుటుంబాలు కలిసి వెతకగా.. కుమ్మరి కుంట వద్ద వారి చెప్పులు, బట్టలు కనిపించాయి. తండావాసులకు సమాచారం ఇచ్చి వెతకగా.. నీటి కుంటలో విగతజీవులై కనిపించారు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో పడినట్లు, ఈత రానందున చనిపోయినట్లు తండావాసులు చెబుతున్నారు. శేఖర్, రాములు మృతితో తండాలో విషాదం అలుముకుంది. తనకున్న ఎకరం భూమిలో వ్యవసాయం చేసుకుంటూ, కూలీ పనులకు వెళ్తూ రాములు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంటికి పెద్ద చనిపోవడంతో రాములు కుటుంబం రోడ్డున పడింది. ఆసరాగా నిలుస్తాడనుకున్న శేఖర్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

ప్రమాద కుంట!

రోడ్డుకు ఆనుకుని కుమ్మరి కుంట ఉంది. ఇందులో 15 రోజుల క్రితం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. కుంట ప్రమాదకరంగా మారిందని, తగు రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.